APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

విలేకరులు కావలెను
స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు
కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు మండల రిపోర్టర్స్ కావలెను.
స్ఫూర్తి పత్రిక Voice of Truth
గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.
ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు.
కొత్త వారికి అవకాశం కలదు.
ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక : 107 | పేజీలు : 04 వెల రూ. 2/- | శుక్రవారం 12-06-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 107 | PAGES : 04 PRICE : 2 | FRIDAY 12 JUNE 2026

Kurnool Edition | Covering Andhra Pradesh & Telangana |

## భారత నౌకపై అమెరికా దాడి.. ముగ్గురు సెయిలర్లు బలి!

- ఒమన్ తీరంలో మీ Settebello అనే నౌకపై అమెరికా జరిపిన దాడిలో ముగ్గురు భారతీయ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.
- కేంద్ర ప్రభుత్వం ఈ విషయాన్ని అధికారికంగా నిర్ధారించింది.



ఒమన్ తీరంలో మీ Settebello అనే నౌకపై అమెరికా జరిపిన దాడిలో ముగ్గురు భారతీయ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. కేంద్ర ప్రభుత్వం మిగతా 2లో

## 100 మిలియన్ బ్యారెళ్ల చమురు తరలించాం

- 200కు పైగా వాణిజ్య నౌకలకు భద్రత కల్పించినట్టు ప్రకటన
- ఇరాన్‌కు ఈ విషయం ఇప్పుడే తెలిసిందన్న అమెరికా అధ్యక్షుడు
- చమురు ధరలు పెరగకుండా ఈ ఆపరేషన్ దోహదపడిందని వెల్లడి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక సంచలన విషయాన్ని వెల్లడించారు. ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, వ్యూహాత్మకంగా కీలకమైన మిగతా 2లో

## రాజ్యసభ సీటు అంశంపె బీజేపీ అనవసరంగా స్పందిస్తోంది

దమ్ముంటే 12 వైఫల్యాలపై జవాబివ్వండి
కేంద్ర ప్రభుత్వ 12 వైఫల్యాలపై సమాధానం చెప్పే దమ్ము బీజేపీకి ఉందా అని ప్రశ్న
ధరల పెరుగుదల, నిరుద్యోగం, మహిళల భద్రతపై కేంద్రాన్ని నిలదీత
లక్షల కోట్ల అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
విభజన రాజకీయాలు చేసే బీజేపీకి ప్రజాభిమానం ఉండదని వ్యాఖ్య



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాజ్యసభ సీటు గురించి బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలను తిప్పికొడుతూ, కేంద్ర ప్రభుత్వ 12 ఏళ్ల వైఫల్యాలపై సమాధానం చెప్పే దమ్ముందా అని సవాల్ విసిరారు. ఈ మేరకు ఆమె గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.రాజ్యసభ సీటు అనేది మాట ఇచ్చిన వారికి, తీసుకున్న వారికి సంబంధించిన వ్యక్తిగత విషయమని, మధ్యలో బీజేపీ నేతల అసహనం, మిగతా 2లో

- ★ఏపీలో కొత్త పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు
- ★విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తామని పేర్కొన్నారు.
- ★ఢిల్లీలో గురువారం జరుగుతున్ననీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు.
- ★'వికసిత్ భారత్ ఏ2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర ఏ2047' ప్రతిష్ఠాత్మక విజన్ ప్లాన్‌ను సమర్పించారు.
- ★పేదరిక నిర్మూళన, భారీస్థాయిలో ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి లక్ష్యాలుగా స్వర్ణాంధ్ర రోడ్‌మ్యాప్ ప్రకటించారు.
- ★గడిచిన రెండేళ్లలో ఏపీ పారదర్శక విధానాల వల్ల రూ. 23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులని ఆకర్షించామని వెల్లడించారు

### ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీతో విద్యార్థులకు

## భవిష్యత్తు నైపుణ్యాలు

రాష్ట్రాల మధ్య అనారోగ్యకర పోటీ వద్దు..
'ప్రాజెక్ట్ సంజీవని' అమలు..
సంతానోత్పత్తి రేటు తగ్గడంపై ఆందోళన..



ఏపీలో కొత్త పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తామని పేర్కొన్నారు. ఢిల్లీలో ఈరోజు (గురువారం) జరుగుతున్ననీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 'వికసిత్ భారత్ ఏ2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర ఏ2047' ప్రతిష్ఠాత్మక విజన్ ప్లాన్‌ను సమర్పించారు. పేదరిక నిర్మూళన, భారీస్థాయిలో ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి లక్ష్యాలుగా స్వర్ణాంధ్ర మిగతా 2లో

### విదేశీ విద్యా పథకం ఈ ఏడాది నుంచే అమలు,

## అన్ని వర్గాలకూ వర్తింపు



- ❄ఎస్సీలతో పాటు బీపీఎల్ పరిధిలోని అన్ని వర్గాలకు అవకాశం
- ❄గత ప్రభుత్వం కంటే ఎక్కువ మందికి లబ్ధి చేకూరుస్తామన్న మంత్రి డోలా
- ❄ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు, హాస్టళ్లలో ఏఐ కెమెరాల ఏర్పాటు
- ❄అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి తరహాలో పథకం రూపకల్పన

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పేద విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే 'విదేశీ విద్యా పథకాన్ని' అమలు చేయనున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రకటించారు. మిగతా 2లో

## అరెస్ట్ వార్తలు ఎల్లో మీడియా ప్రచారం మాత్రమే: కారుమూరి



- ⌘మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వర రావు అరెస్ట్ అంటూ వస్తున్న వార్తలను ఆయన ఖండించారు.
- ⌘నేను అరెస్ట్ అంటూ ఎల్లో మీడియాలో వస్తున్న వార్తలు కేవలం తప్పుడు ప్రచారం మాత్రమే. మిగతా 2లో

### ప్రజలపై కక్షకట్టినట్టుగా

## చంద్రబాబు రెండేళ్ల పాలన

వైయస్సార్సీపీ పోరాటాలు చూసి చంద్రబాబులో వణుకు

- కూటమి నీచ నిక్రృష్ట పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత
- స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్సీపీ సత్తా చాటాలి
- చంద్రబాబు రెండేళ్ల పాలన చూస్తే రాష్ట్ర ప్రజల మీద కక్ష కట్టినట్టుగానే ఉందని, రాష్ట్రం ఆటవిక రాజ్యంగా మారిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.



చంద్రబాబు రెండేళ్ల పాలన చూస్తే రాష్ట్ర ప్రజల మీద కక్ష కట్టినట్టుగానే ఉందని, రాష్ట్రం ఆటవిక రాజ్యంగా మారిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మిగతా 2లో

### పవన్ అనే పేరును

## మార్షల్ ఆర్ట్స్ గురువు పెట్టారు

నా అసలు పేరు ఇది కాదు: పవన్ కల్యాణ్

- తన అసలు పేరు శ్రీ కల్యాణ్ కుమార్ అని తెలిపిన పవన్ కల్యాణ్
- స్కూల్ రికార్డుల్లో శ్రీ అనే పదాన్ని తొలగించి కె.కల్యాణ్ కుమార్ అని పెట్టారని వెల్లడి
- తెలుగు చలనచిత్ర పరిశ్రమలో 'పవర్ స్టార్' అనే పేరు ఒక బ్రాండ్. ఆయన నడక, నడిచే స్టైల్, మాట్లాడే తీరు.. ఇలా ప్రతి ఒక్కటి అభిమానులకు పూనకాలు తెప్పిస్తాయి.



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో 'పవర్ స్టార్' అనే పేరు ఒక బ్రాండ్. ఆయన నడక, నడిచే స్టైల్, మాట్లాడే తీరు.. ఇలా ప్రతి ఒక్కటి అభిమానులకు పూనకాలు తెప్పిస్తాయి. ఆయనే ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి మిగతా 2లో

## విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం పరుగులు



- ▸▸రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమంలో కూటమి
- ▸▸ప్రభుత్వం కొత్త అధ్యాయం
- ▸▸చంద్రబాబు విజన్, పవన్ కళ్యాణ్ సహకారం, లోకేష్ పరుగులతో రాష్ట్రం అభివృద్ధి
- ▸▸పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు 1,150 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి పనులు

గత ఐదేళ్ల విధ్వంసకర పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని, అయితే సీఎం చంద్రబాబు మిగతా 2లో

- ➤'మెగా' డీఎస్సీ. పేరులోనే మోసం
- ➤దగా, మోసం, అబద్ధాలు, స్కామ్, ఇవే కనిపిస్తాయి
- ➤డీఎస్సీ--2025లో అంతులేని అక్రమాలు
- ➤దిగ్భ్రాంతికర రీతిలో తండ్రీ కొడుకుల స్కామ్
- ➤లక్షల మంది నమ్మకాన్ని వమ్ము చేశారు
- ➤లోతుగా దర్యాప్తు చేస్తే అనేక విషయాలు
- ➤గతంలో ఎప్పుడూ జరగని రీతిలో డీఎస్సీ స్కామ్
- ➤స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల భర్తీలో అంతా ఇష్టారాజ్యం
- ➤నియమావళి మారుస్తూ కొత్తగా రెండు జీఓలు
- ➤పరీక్ష లేకుండానే స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీ
- ➤పతకాలు సాధించకున్నా క్రీడా పోటీలో పాల్గొంటే చాలు!
- ➤లక్షలాది అభ్యర్థులు, నిరుద్యోగుల నమ్మకాన్ని వమ్ము చేసి, ఇష్టారాజ్యంగా నిర్వహించిన పరీక్ష, అభ్యర్థుల ఎంపికపై సీబీఐతో దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

### డీఎస్సీ-2025లో

## సీబీఐ దర్యాప్తు జరపాలి

లక్షలాది మంది జీవితాలతో ఆడుకున్నారు..
మెగా డీఎస్సీ స్కామ్. ఎందరికో రోదన
రికార్డు అంటే ఏమిటో నేను చెబుతా



తొలి సంతకం అంటూ నానా హడావిడి చేసి టీచర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన డీఎస్సీ--2025లో గతంలో ఎన్నడూ లేని, వినని విధంగా సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు అక్రమాలకు పాల్పడ్డారని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆక్షేపించారు. లక్షలాది అభ్యర్థులు, నిరుద్యోగుల నమ్మకాన్ని వమ్ము చేసి, ఇష్టారాజ్యంగా నిర్వహించిన పరీక్ష, అభ్యర్థుల ఎంపికపై సీబీఐతో దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. అప్పుడు ఇంకా అనేక విషయాలు మిగతా 2లో

## ఏపీ లిక్కర్ స్కాం కేసులో సంచలనం.. రాజ్ కసిరెడ్డి అరెస్ట్



- ❖వైసీపీ ప్రభుత్వం హయాంలో చోటు చేసుకున్న లిక్కర్ స్కాం కేసు లో సంచలన పరిణామం చోటు చేసుకుంది.
- ❖ఉదయం ఈ కేసులో నిందితులుగా ఉన్న రాజ్ కసిరెడ్డి సహా ఆరుగురు నివాసాల్లోనే 10 ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు.

వైసీపీ ప్రభుత్వం హయాంలో చోటు చేసుకున్న లిక్కర్ స్కాం కేసు లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. ఉదయం ఈ కేసులో నిందితులుగా ఉన్న రాజ్ కసిరెడ్డి సహా ఆరుగురు నివాసాల్లోనే 10 ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. మిగతా 2లో

# 30 ఏళ్లు దాటిన పురుషులు తప్పకుండా వీటిని రోజూ తీసుకోవాలి



పురుషుల్లో 30 ఏళ్లు దాటిన తరువాత నుంచి శరీరంలో అనేక మార్పులు సంభవిస్తుంటాయి. ముఖ్యంగా కండరాల పనితీరు మందగిస్తుంది. కండరాలు కుచించుకుపోతుంటాయి. ప్రతి 10 ఏళ్లకు ఒకసారి 3 నుంచి 5 శాతం మేర కండరాల మోతాదు తగ్గుతుంది. దీంతో శక్తి నశించిపోతుంది. అయితే పురుషుల్లో కండర పుష్టికి టెస్టోస్టిరాన్ అనే హార్మోన్ దోహదపడుతుంది. కానీ 40 ఏళ్లు దాటిన అనంతరం ఇది కూడా తగ్గుతుంటుంది. కనుక 40 ఏళ్లు దాటిన తరువాత నుంచి పురుషుల్లో గణనీయమైన మార్పులు వస్తుంటాయి. ముఖ్యంగా బరువు ఎత్తడం వంటి పనులు చేయలేకపోతుంటారు. కానీ ముందు నుంచే వ్యాయామం చేస్తే కండరాల క్షీణతను కాస్త నెమ్మదింపజేయవచ్చు.

### కండరాల క్షీణత ఎక్కువగానే..

రోజూ వ్యాయామం చేసే వారిలో కండరాల క్షీణత తక్కువగా ఉంటుంది. కనుక రోజూ కనీసం 30 నిమిషాల పాటు అయినా సరే వ్యాయామం చేయాల్సి ఉంటుంది. వ్యాయామం చేయడం వల్ల కండరాల క్షీణతను తగ్గించవచ్చు. అలాగే ప్రోటీన్లు ఉండే ఆహారాలను కూడా తీసుకుంటుండాలి. దీంతో కూడా మంచి ఫలితం ఉంటుంది. ఇక జిమ్‌లలో వ్యాయామాలు చేసేవారు ప్రోటీన్ పొడులను తీసుకుంటూ ఉంటారు. ఇది ఈ మధ్య కాలంలో ఎక్కువైందని చెప్పవచ్చు. కానీ ఈ పొడులను డాక్టర్ సలహా మేరకు తీసుకోవాల్సి ఉంటుంది.

### ఎంత మోతాదులో..?

ఇక శారీరక శ్రమ, వ్యాయామం చేయకపోతే అలాంటి వారు రోజుకు తమ శరీర బరువులో ఒక కిలోకు 0.8 గ్రాముల ప్రోటీన్‌ను తీసుకుంటే చాలు. అయితే కండరాల నిర్మాణం కోరుకునే వారు మాత్రం 1.2 గ్రాముల వరకు ప్రోటీన్‌లను తీసుకోవాల్సి ఉంటుంది. ఉదాహరణకు 80 కిలోల బరువు ఉన్న వ్యక్తి రోజూ వ్యాయామం చేస్తుంటే రోజుకు సుమారుగా 95 గ్రాముల మేర ప్రోటీన్‌లను తీసుకోవాల్సి ఉంటుంది. రోజుకు అవసరమైన దాంట్లో 20 నుంచి 40 శాతం ప్రోటీన్లను వ్యాయామం చేసిన గంటలోపు తీసుకోవాలి. దీంతో కండరాలు త్వరగా మరమ్మత్తులకు గురవుతాయి. దీంతో కండరాల నిర్మాణం జరుగుతుంది.

### ప్రోటీన్లు ఉండే ఆహారాలు..

అయితే ఎంత ప్రోటీన్‌ను తీసుకుంటున్నాం అనేది తినే పదార్థాన్ని బట్టి ఉంటుంది. సాధారణంగా 85 గ్రాముల చికెన్ తీసుకుంటే అందులో 24 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది. 225 గ్రాముల పెరుగు తింటే 23 గ్రాములు, ఉడికించిన పప్పులను ఒక కప్పు తింటే 18 గ్రాములు, 85 గ్రాముల చేపలతో 17 గ్రాములు, ఒక గుడ్డుతో 6.5 గ్రాములు, ఒక కప్పు పల్లీలతో 7 గ్రాముల ప్రోటీన్ లభిస్తాయి. కనుక ఈ మోతాదు ప్రకారం ప్రోటీన్లను లెక్కవేసుకోవాల్సి ఉంటుంది. ప్రోటీన్లు మనకు కోడిగుడ్లు, చీజ్, పనీర్, పిస్తా, పప్పు దినుసులు వంటి వాటి ద్వారా లభిస్తాయి. అన్ని రకాల ఆహారాలను రోజూ తీసుకోవడం వల్ల ప్రోటీన్లు సరిగ్గా అందేలా చూసుకోవచ్చు. ప్రోటీన్ల వల్ల కండరాలు నిర్మాణం అవుతాయి. శక్తి లభిస్తుంది. వయస్సు మీద పడిన తరువాత కండరాల క్షీణత వేగంగా ఉంటుంది కనుక ప్రోటీన్లను తింటే కండరాల క్షీణతను నెమ్మదింపజేయవచ్చు. ఈ విధంగా ప్రోటీన్లు మనకు మేలు చేస్తాయి.

# అప్పులలో రికార్డు



సూదిమొనంత పనిచెయ్యనోళ్లు ఏనుగంత అప్పు తెచ్చి రాష్ట్ర ప్రజల నెత్తిమీద రుద్దారు. అప్పు చేయడమే తప్పన్నట్టుగా ఇల్లెక్కి కూసినోళ్లు అప్పుల కుప్పలుగా తయారయ్యారు. పాత సర్కారు చేసిన అప్పుల మీద రోతమాటలు మాట్లాడినోళ్లు చేసిన అప్పుల లెక్క చూస్తే గుండె గుబేలనిపించక మానదు. అప్పు చేయడమే తప్పన్నోళ్లు అధికారంలోకి వచ్చి పది నెలలైనా పూర్తికాకముందే చేసిన అప్పు అక్షరాలా రూ.75,118 కోట్లు. ఉమ్మడి రాష్ట్రంలో అన్ని సర్కార్లు కలిసి చేసిన మొత్తం అప్పు రూ.72,658 కోట్లే. అది 60 ఏండ్ల అప్పు. ఆ సంగతి కాంగ్రెస్ శ్వేతపత్రంలోనే రాసుకున్నది. మరి ఏడాదికి రెండు నెలలు తక్కువ ఉండగానే అంతకుమించి అప్పు చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? ఎక్కడెక్కడో, ఏవేవో జామీనులిచ్చి తెచ్చిన అంతలావు సొమ్ము ఏం చేశారు? ఎక్కడ పోశారు? ఒక్క ఇటుక పెట్టలేదు. మీటరు గోడ లేపలేదు. ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వలేదు. డీఏ కూడా ఇవ్వలేదు. ఒక్క కొత్త ఉద్యోగం ఇవ్వలేదు. మరి ఏమయ్యాయి అప్పు తెచ్చిన వేల కోట్లు? రైతుబంధు వేశారా? అంటే వేయలేదు. అన్నమాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేశారా? అంటే చేయలేదు. మహిళలకు, వృద్ధులకు పింఛన్లు పెంచలేదు. ఆడబిడ్డలకు తులం బంగారం పంచలేదు. కనీసం పుట్టిన పాపకు కేసీఆర్ కిట్ ఇవ్వలేదు. నిరుద్యోగ భృతి అతీగతీ లేదు. దళితబంధు జాడే లేదు. ప్రాజెక్టు కట్టడం మాట దేవుడెరుగు, కనీసం కిలోమీటరు రోడ్డు కూడా వేయలేదు. బాండ్లు రాసిచ్చి మరీ తెస్తున్న అప్పునంతా ఎక్కడ ఖర్చు చేశారో చెప్పే నాథుడే కరువయ్యాడు. రూ.80 వేల కోట్ల కాళేశ్వరంలో లక్ష కోట్లు చేతులు మారాయని వితండవాదం చేసినవాళ్లు దాదాపుగా అంతే మొత్తాన్ని తెచ్చి ఏ గొయ్యిలో పోశారో చెప్పలేకపోతున్నారు. కేసీఆర్ అప్పు తేలేదని ఎవరన్నారు? అప్పుచేసి తెచ్చిన సొమ్మును ఏం చేశారనేది అసలు సంగతి. ఆ సొమ్మును కేసీఆర్ సంపదను పెంచేందుకు వినియోగించడం వల్లే రాష్ట్రం అభివృద్ధిలో అంగలు వేసిందనేది ప్రత్యక్షర సత్యం. మిషన్ భగీరథతో ఇంటింటికీ నల్లా నీళ్లు అందించారు. మిషన్ కాకతీయతో వేల చెరువుల పూడిక తీశారు. కాంగ్రెస్ సర్కారు కనీసం తట్టెడు మట్టి ఎత్తలేదు. చెంబెడు నీళ్లు ఇవ్వలేదు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి ఏడాదైనా కొత్త పని ఒక్కటీ మొదలుపెట్టలేదు. అభివృద్ధి ఆగమైంది. సంక్షేమం సడుగులు ఇరిగినై. అప్పులు మాత్రం తుప్పల్లా పెరిగినై. ఏమయ్యాయి అప్పు చేసి తెచ్చిన నిధులు? అని ప్రజలు అడుగుతున్నారు. ఎవరి జేబుల్లోకి వెళ్లాయని నిలదీస్తున్నరు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరంతో కోటి రతనాల వీణ కోటి ఎకరాల మాగాణంగా రూపు సవరించుకుంది. రాష్ట్రం పచ్చగా కళకళలాడింది. ప్రజల బతుకులు మారాయి. మరి మూటల కొద్దీ పైసలు తెచ్చి కాంగ్రెస్ ఏం కట్టింది? అంటే సమాధానం సున్నా. తెచ్చిన అప్పులపై ప్రజలకు పైసా పైసా లెక్క చెప్పాల్సి ఉంటుందని కాంగ్రెస్ సర్కారు పెద్దలు గుర్తుంచుకుంటే మంచిది. సంపద పెంచి అందరికి పంచిన చరిత్ర కేసీఆర్‌ది. అధికారమే సోపానంగా, అడ్డగోలు హామీలతో ప్రజలను వంచించిన కాంగ్రెస్‌కు కూలగొట్టుడు తప్ప కట్టుడు తెలువదని ప్రజలకు మరోసారి తెలిసివచ్చింది.

# ఈస్టర్న్ లడాఖ్‌లో ఇండో-చైనా బలగాల కోఆర్డినేటెడ్ పెట్రోలింగ్



ఈస్టర్న్ లడాక్‌లోని డెమ్‌చోక్‌లో రెండు దేశాల బలగాలు.. సహకార పద్ధతిలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాయి. భారతీయ ఆర్మీ వర్గాలు ఈ విషయాన్ని శుక్రవారం పేర్కొన్నాయి. త్వరలో దేప్‌సాంగ్ వద్ద కూడా కోఆర్డినేటెడ్ పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. ఈస్టర్న్ లడాక్‌లోని రెండు ప్రాంతాల నుంచి బలగాల ఉపసంహరణ బుధవారం ప్రారంభమైంది. 2020 మే నెల నుంచి రెండు దేశాల మధ్య ఉద్రిక్తంగా ఉన్న అన్ని ప్రదేశాల నుంచి ప్రస్తుతం బలగాల ఉపసంహరణ జరిగినట్లు పేర్కొన్నారు.

# వీఆర్వో మహమ్మద్ హుస్సేన్ కుటుంబానికి ఊరటనిచ్చిన జిల్లా పరిపాలన








- కుమారుడికి ఉద్యోగ నియామక పత్రం..
- కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి ప్రత్యేక చొరవపై ఉద్యోగ సంఘాల అభినందనలు.
- బాధిత కుటుంబానికి అండగా నిలిచిన రెవెన్యూ, సచివాలయ ఉద్యోగ సంఘాలు.

**కర్నూలు, జూన్ 11 (స్ఫూర్తి పత్రిక):** కర్నూలు అర్బన్ మండలంలో గ్రామ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కే.శే.టి. మహమ్మద్ హుస్సేన్ ఇటీవల మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబానికి తక్షణ సహాయం అందించేందుకు జిల్లా పరిపాలన యంత్రాంగం, రెవెన్యూ శాఖ అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు సమన్వయంతో చర్యలు చేపట్టారు. మృతుని కుటుంబానికి జీవనాధారం కల్పించే ఉద్దేశంతో అర్హత కలిగిన కుటుంబ సభ్యుడు లిషేక్ మౌలాలి భాషకు రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా నియామకం కల్పించినట్లు ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా జోహరాపురం గ్రామ పరిధిలో రెండు సెంట్ల ఇంటి స్థలాన్ని కూడా కేటాయించినట్లు పేర్కొన్నారు. మహమ్మద్ హుస్సేన్ మృతి చెందిన రోజునే జిల్లా యంత్రాంగం స్పందించి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.50 వేల నగదు అందజేసినట్లు తెలిపారు. అంత్యక్రియల నిర్వహణ కోసం రెవెన్యూ శాఖ తరపున అదనపు సహాయం అందించడంతో పాటు వీఆర్వో గ్రేడ్-2 సంఘం కూడా ఆర్థిక సహకారం అందించినట్లు వెల్లడించారు. ఈ మొత్తం ప్రక్రియలో వీఆర్వో గ్రేడ్-2 సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్, జిల్లా కార్యదర్శి దర్గా కుమార్, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగ సంఘ నాయకులు శివప్రసాద్, చక్రి, మద్దిలేటి తదితరులు ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి ఉద్యోగం, ఆర్థిక సహాయం, ఇంటి స్థలం వంటి అంశాలను తక్కువ సమయంలో అందించేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ, జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి రవికుమార్ తో పాటు సంబంధిత శాఖ అధికారులకు వీఆర్వో గ్రేడ్-2 సంఘం, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగుల కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా నిలుస్తామని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. మృత ఉద్యోగికి సంబంధించిన ప్రభుత్వ పరమైన ప్రయోజనాలు, ఇతర బకాయిలు నిబంధనల ప్రకారం త్వరితగతిన అందేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో గ్రేడ్-2 సంఘం జిల్లా కోశాధికారి మద్దిలేటి, వెంకటేష్, సీతారాముడు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు భాగ్యమ్మతో పాటు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫిరాయింపులేనా ప్రజలను పట్టించుకోరా

'ఇంకేముంది బీఆర్ఎస్ పనైపోయింది. అందరూ మా వైపు వచ్చేస్తున్నారు. ఖేల్ ఖతం దుకనం బంద్' అంటూ అధికారంలోకి వచ్చిన కొత్తలో కాంగ్రెస్ నేతలు ఊదరగొట్టారు. వారన్నట్టే ఓ పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జారుకున్నారు. ఆ వలస అంతటితో ఆగిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకం చూశాక తెలిసి తెలిసి ఆ పార్టీలో చేరడానికి ఎవరూ సాహసించడం లేదు. ఆశల రెక్కలొచ్చి ఎగిరిపోయిన ఎమ్మెల్యేలు సైతం స్థానిక కాంగ్రెస్ కుంపట్ల వేడి ఉక్కపోత భరించలేక సతమతమవుతున్నారు. కాంగ్రెస్ కండువాలు కప్పుకొన్న ఎమ్మెల్యేల్లో ఒకరిద్దరు తామింకా బీఆర్ఎస్సే అని బుకాయిస్తున్నారే కానీ, ధైర్యంగా 'మేం కాంగ్రెస్' అని చెప్పలేకపోతున్నారు. కొందరు తిరిగి సొంతింటికి రావడానికి ముహూర్తాలు చూసుకుంటున్నారు. విద్యార్థులు, యువత తమ సమస్య ల పరిష్కారం కోసం, ఎన్నికల హామీల అమలు కోసం ఉద్యమిస్తున్నారు. తులం బంగారం ఏద ని తల్లులు ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగులు పెదవి విరుస్తున్నారు. ఏకంగా పోలీసులే వీధుల్లోకి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. మత వైషమ్యాల ప్రమాదం మళ్లీ పొంచి చూస్తున్నది. ఫిరాయింపు ఎమ్మెల్యేలు పదవిలో కొనసాగుతారా? లేక అనర్హత వేటుకు గురవుతారా? అన్న డోలాయమాన పరిస్థితి సద్దుమణిగిన తర్వాత కొత్త పీసీసీ అధ్యక్షుడు మళ్లీ పాత రాగాన్ని అందుకున్నారు. చీలికలు, ఫిరాయింపులు అంటూ పదే పదే గొంతు చించుకుంటున్న కాంగ్రెస్ వ్యవహారశైలి చూస్తుంటే గురివింద సామెత గుర్తుకొస్తున్నది. వాస్తవానికి, కాంగ్రెస్ పార్టీలో వచ్చినన్ని చీలికలు, జరిగినన్ని ఫిరాయింపులు ఇతర ఏ పార్టీల్లో చోటుచేసుకోలేదు.

# ప్రజల మనిషి వట్టికోట



ప్రజల కోసమే పుట్టి, ప్రజల కోసమే బతికి, ప్రజల కోసమే మరణించినవారిని ప్రజలు మరిచిపోతారేమో కానీ, చరిత్రలో వారు సృష్టించుకున్న పేజీలు మాత్రం మరిచిపోలేవు. నిరంతరం వారి త్యాగా లను గుర్తుచేస్తూనే ఉంటాయి. వారు సృష్టించుకున్న చైతన్యదీప్తి ఈ సమాజాన్ని ఎప్పుడూ ముందుకు నడిపిస్తూనే ఉంటుంది. అందుకే చరిత్ర ఈ మహనీయులను ప్రజల మనుషులుగా అభివర్ణిస్తుంది. ఆ విధంగా గుర్తించినవారిలో వట్టికోట ఆళ్వారుస్వామి ముందువరుసలో ఉంటారు. 'విశ్రాంతి తెలియనివాడు-స్వసుఖం కోరనివాడు వారం వారం మారనివాడు-రంగులద్దుకోలేనివాడు' అని వట్టికోట ఆళ్వారుస్వామిని కీర్తిస్తూ తన అద్భుతరచన 'అగ్నిధార'ను వట్టికోటకు అంకితమిచ్చారు మహాకవి దాశరథి. అంతేకాదు, కేతవరపు రామకోటి శాస్త్రి తన 'పీహెచ్‌డీ సిద్ధాంత' గ్రంథాన్ని, దాశరథి రంగాచార్య తన 'జనపదం' నవలను అంకితమిచ్చారు. తెలంగాణ తొలితరం నవలా సాహిత్యకారుడు వట్టికోట ఆళ్వారుస్వామి స్ఫూర్తి, రాష్ట్ర సాధన కోసం సాగిన సాహిత్య, సాంస్కృతిక ఉద్యమంలో కీలక భూమికను పోషించిందని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 'వట్టికోట'ను ప్రశంసించారు. ఎందరో మహనీయుల ప్రశంసలందుకున్న వట్టికోట 1915 నవంబర్ 1న నల్గొండ జిల్లాలోని చెరువు మాదారం గ్రామంలోని నిరుపేద (సింహాద్రమ్మ- రామచంద్రాచార్య) దంపతులకు జన్మించారు. చిన్నతనంలోనే తండ్రి చనిపోయారు. ఆయన కుటుంబం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చింది. కాంచనపల్లి సీతారామారావు అనే ఉపాధ్యాయునికి వండిపెడుతూ వట్టికోట తన చదువును కొనసాగించారు. ఆ తర్వాత గ్రంథాలయాలనే పవిత్ర ఆలయాలుగా భావించిన వట్టికోట నిరంతరం గ్రంథాలయాల్లోనే గ్రంథ పఠనం చేస్తూ సాహిత్య సౌరభాలను ఆఘ్రాణించారు. విజయవాడలో ఒక హోటల్‌లో సర్వర్‌గా పనిచేసినప్పుడు అక్కడి సాహిత్యకారులతో పరిచయం ఏర్పరుచుకున్నారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు వచ్చిన వట్టికోట 1936-37లో గోలకొండ పత్రికలో ప్రూఫ్ రీడర్‌గా, ఆ తర్వాత మీజాన్ పత్రికలో ఫ్రీలాన్స్ జర్నలిస్ట్‌గా పనిచేశారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పరితపించే ఆయనకు ఆంధ్ర మహాసభతో సాన్నిహిత్యం ఏర్పడింది. దాంతో ఆంధ్ర మహాసభ, నల్గొండ శాఖకు అధ్యక్షుడయ్యారు. కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా, స్టేట్ కాంగ్రెస్, ఆర్యసమాజ్ కార్యకర్తగా, అభ్యుదయ రచయితల సం ఘం, తెలంగాణ రచయితల సంఘం సభ్యుడిగా నిరంతరం ప్రజల కోసమే జీవించారు. ఇక నిజాం వ్యతిరేక పోరాటాల్లో పాల్గొనడంతో ప్రభుత్వ ఆగ్రహానికి గురై జైలు పాలయ్యారు. జైలు లోపల గడిపిన రోజుల్లో అప్పటికే జైల్లో ఉన్న దాశరథితో సాన్నిహిత్యం ఏర్పడింది. జైలు గోడలపై బొగ్గుతో రాసిన దాశరథి కవితలను కంఠస్థం చేసేవారు. జైలు నుంచి విడుదలైన వట్టికోట సమాజ చైతన్యానికి విజ్ఞాన ప్రచారమే సాధనమని భావించారు. అందుకే సికింద్రాబాద్‌లో దేశోద్ధారక గ్రంథమాలను స్థాపించి పలువురు ప్రముఖుల గ్రంథాలను ప్రచురించారు. ఈ గ్రంథమాల సురవరం ప్రతాపరెడ్డి రాసిన 'హైందవ ధర్మవీరులు', 'ప్రాథమిక స్వత్వములు' గ్రంథాలతో సహా 35 గ్రంథాలను ప్రచురించింది. అంతేకాదు ఊరూరా తిరుగుతూ ఈ గ్రంథాలను తక్కువ ధరకే విక్రయించిన వట్టికోట సమాజంలో చైతన్యదీప్తిని ప్రజ్వరిల్లజేశారు. సాహిత్య ప్రచార సారథిగా మాత్రమే కాదు, ఆయన తొలితరం నవలా రచయిత, కథకుడు, సంపాదకుడు, ప్రచురణకర్త కూడా. వట్టికోట కొంతకాలం 'తెలుగు తల్లి' అనే మాసపత్రికను నిర్వహించారు. 'తెలంగాణ' అనే వార్తాపత్రికను కూడా నడిపారు. ఆయన రాసిన 'ప్రజల మనిషి' 1938కి ముందు నిజాం పాలన కింద ఉన్న తెలంగాణ పరిస్థితులకు దర్పణం పడుతుంది. 'జైలు లోపల' అనే కథా సంపుటి తాను జైలులో స్వయంగా దర్శించిన ఖైదీల విభిన్న మనస్తత్వాలను విపులంగా విశదీకరిస్తుంది. ఇక 'గంగు' అసంపూర్ణ నవల 1940-45 మధ్య నిజాంకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటానికి అద్దం పడుతుంది. 'రామప్ప రభస' వ్యాసాలు సామాజిక సమస్యలను కండ్లెదుట వ్యంగ్యంగా నిలుపుతాయి. అంతేకాదు వట్టికోట 'ధర్మరాజు' అనే కలం పేరుతో కూడా కొన్ని రచనలు చేశారు. తన జీవితాన్ని ప్రజలకే అంకితం చేసిన ప్రజల మనిషి వట్టికోట ఆళ్వారుస్వామి. 1961, ఫిబ్రవరి 5న దివంగతులయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అప్పటి ప్రభుత్వం 2014, నవంబర్ 1న ఆయన శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించింది. అంతేకాదు, హైదరాబాద్‌లోని సిటీ సెంట్రల్ గ్రంథాలయానికి వట్టికోట ఆళ్వారుస్వామి పేరు పెట్టాలని గత ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయం.

# యవ్వనంగా కనిపించాలా అయితే పుట్టగొడుగులను తినండి



గ్రామీణ ప్రాంతాల్లో అయితే మనకు పుట్టగొడుగులు ఈ సీజన్‌లో ఎక్కువగా లభిస్తుంటాయి. అయితే పుట్టగొడుగులను ఇప్పుడు చాలా మంది పండిస్తున్నారు. కనుక మనకు ఇవి ఎప్పుడంటే అప్పుడు అందుబాటులో ఉంటున్నాయి. పుట్టగొడుగులు ఫంగస్ జాతికి చెందినవి. వీటిని శాకాహారంగా చెప్పవచ్చు. పుట్టగొడుగులతో చేసే ఏ వంటకం అయినా సరే ఎంతో రుచిగా ఉంటుంది. అందుకనే రెస్టారెంట్లలో చాలా మంది వెజిటేరియన్లు పుట్టగొడుగులను తినేందుకు ఇష్టపడుతుంటారు. అయితే పుట్టగొడుగులు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తినడం వల్ల పలు అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు.

### సూర్య కిరణాల నుంచి రక్షణ..

పుట్టగొడుగుల్లో బీటా గ్లూకన్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి సాల్యుబుల్ ఫైబర్ జాతికి చెందినవి. హానికర బాక్టీరియాను ఇవి నిర్మూలిస్తాయి. దీంతో చర్మ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. అలాగే మొటిమలు, మచ్చల నుంచి విముక్తి లభిస్తుంది. కనుక పుట్టగొడుగులను తరచూ తింటుండాలి. వీటిలో ఎర్గోథియోనెయిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఒక అమైనో ఆమ్లం. ఇది యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి ఉంటుంది. ఇది డీఎన్‌ఏకు మరమ్మత్తులు చేస్తుంది. సూర్యకాంతి వల్ల డ్యామేజ్ అయిన కణాలను తిరిగి పునరుద్ధరిస్తుంది. సూర్యుని నుంచి వచ్చే అల్ట్రా వయోలెట్ కిరణాల నుంచి, కాలుష్య కారకాల నుంచి రక్షణను అందిస్తుంది. దీని వల్ల చర్మం సురక్షితంగా ఉంటుంది. పలు రకాల పుట్టగొడుగుల్లో పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్ల జాబితాకు చెందుతాయి. వీటిల్లో పాలిశాకరైడ్స్ ఉంటాయి. ఇవి చర్మాన్ని మృదువుగా మార్చుతాయి. తేమగా ఉండేలా చూస్తాయి. పుట్టగొడుగులలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాల నిర్మాణం సరిగ్గా ఉంటుంది. అలాగే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతో వయస్సు మీద పడుతున్నప్పటికీ యవ్వనంగా కనిపిస్తారు.

### స్కిన్ టోన్ మెరుగు పడుతుంది..

పుట్టగొడుగులలో మెలనిన్ అధికంగా ఉంటుంది. ఇది చర్మాన్ని హానికర కిరణాల నుంచి రక్షిస్తుంది. వీటిలో కోజిక్ యాసిడ్ ఉంటుంది. ఇది సహజసిద్ధమైన సమ్మేళనం. ఇది చర్మానికి కాంతినిస్తుంది. డార్క్ స్పాట్స్‌ను తొలగిస్తుంది. దీంతో స్కిన్ టోన్ మెరుగు పడుతుంది. పుట్టగొడుగులు అన్నీ కూడా తినేవి కావు, వీటిల్లో తినే పుట్టగొడుగులు వేరే ఉంటాయి. అయితే మార్కెట్‌లో మాత్రం తినే పుట్టగొడుగులనే విక్రయిస్తుంటారు. ఇక ప్రపంచవ్యాప్తంగా చాలా పుట్టగొడుగు వెరైటీలు ఉన్నప్పటికీ మనం తినే పుట్టగొడుగులు మాత్రం 13 రకాలు మాత్రమే ఉన్నాయి. ఇవి చర్మాన్ని సంరక్షించడంతోపాటు అందాన్ని కూడా ఇస్తాయి. అందువల్ల పుట్టగొడుగులను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి.

# మేడ్ ఇన్ ఇండియా 'ప్రచండ' హెలికాప్టర్ల కొనుగోలుకు విదేశాల నుంచి ఆర్డర్లు..!



మేకిన్ ఇండియా.. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమమిది. పదేళ్ల క్రితం ప్రారంభమైన ఈ ఎక్స్‌క్లూసివ్ ప్రోగ్రామ్‌తో భారత్ వండర్స్ సృష్టిస్తోంది. క్రమంగా దేశంలో తయారీ రంగం పైచేయి సాధిస్తూ.. ఉత్పత్తి భారీగా పెరుగుతోంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా మేడిన్ ఇండియా వస్తువులకు డిమాండ్ పెరుగుతోంది. ఈ క్రమంలోనే రక్షణ రంగంలో భారతదేశం దృష్టి స్వయం సమృద్ధిగా ఉండటమే. గత కొన్నేళ్లుగా భారత్‌లో అనేక రక్షణ పరికరాలు, ఆయుధాలు, హెలికాప్టర్లు తయారవడానికి ఇదే కారణం.తాజాగా హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (%ఎజూ%) నుంచి నాలుగు తేలికపాటి యుద్ధ హెలికాప్టర్లు 'ప్రచండ' కొనుగోలు చేసేందుకు నైజీరియా సిద్ధమవుతోంది. వీటిని కొనుగోలు చేసేందుకు సాఫ్ట్ క్రెడిట్ కోసం నైజీరియా ఏర్పాట్లు చేస్తోంది. నైజీరియా ఆర్మీ అధికారులు ధృవ్ హెలికాప్టర్‌ను నడపడంలో ప్రాక్టీస్ చేసిన సంగతి తెలిసిందే..! మేకిన ఇండియాలో భాగంగా స్వదేశీ పరిజ్ఞానంతో ప్రచండను ఈ హెలికాప్టర్‌పై నిర్మించారు.వాస్తవానికి నిజానికి, ప్రచండ బరువు పరంగా చాలా తేలికైన హెలికాప్టర్. ఇది సీమ్‌పై శత్రువుల కార్యకలాపాలపై నిఘా ఉంచడంలో సహాయపడుతుంది. ప్రచండకు ఇద్దరు కూర్చునే సామర్థ్యం ఉంది. దీని పొడవు 51.10 అడుగులు, ఎత్తు 15.5 అడుగులు. దాని బరువు 5800 కిలోలు. ఈ హెలికాప్టర్ గంటకు 268 కి.మీ వేగంతో ప్రయాణించగలదు. దీని పోరాట పరిధి 550 కిలోమీటర్లు.ఈ హెలికాప్టర్‌లోని మరో ప్రత్యేకత ఏమిటంటే ఎగరగల సామర్థ్యం. ఇది ఏకంగా మూడున్నర గంటలపాటు నిరంతరంగా ఎగరగలదు. ధృవ్ హెలికాప్టర్ల నుంచి ఈ హెలికాప్టర్‌ను రూపొందించారు. 1999లో కార్గిల్ యుద్ధ సమయంలో ఈ హెలికాప్టర్ అవసరమని భారత సైన్యం భావించింది. ఆ తర్వాతే దానికి సంబంధించిన పనులు ప్రారంభమయ్యాయి.ఇప్పుడు ఆయుధాల పరంగా చూస్తే, ఈ హెలికాప్టర్‌లో 20 %ఎఎ వీ%621 ఫిరంగి లేదా నెక్స్టర్ %ఎనూ%-20 టరెట్ గన్‌ని అమర్చవచ్చు. రాకెట్లు, క్షిపణులు, బాంబులను కూడా నాలుగు హార్డ్ పాయింట్లలో అమర్చవచ్చు. ఈ హెలికాప్టర్‌లో అత్యాధునిక ఏవియానిక్స్ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో శత్రువులను కనుగొనడం చాలా సులభం. ఇది రాడార్, లేజర్ హెచ్చరిక వ్యవస్థతో అనుసంధానం చేయబడి ఉంటుంది, దీని కారణంగా శత్రువులు దాడి చేయలేరు.భారత్ మారుతోంది. ఒప్పుడు ఎన్నో దిగుమతులు.. ఇప్పుడు అన్నీ ఉత్పత్తులే. మేకిన్ ఇండియా నినాదం క్రమంగా ప్రతిఫలాలను ఇస్తోంది. ప్రధాని మోదీ కలలు సాకారమవుతుండడంతో పాటు.. దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తోంది. 2014లో ప్రతిష్టాత్మకంగా మేకిన్ ఇండియాను లాంచ్ చేశారు మోదీ. భారత్‌ను ప్రపంచంలో టాప్ ఉత్పత్తి దేశంగా మార్చేందుకు కలలు కన్నారు. దీనికోసం పక్కా ప్రణాళికలతో ముందుకు సాగారు. పదేళ్ల తర్వాత ఇప్పుడు దాని ప్రతిఫలాలను దేశం చూస్తోంది. 2014లో దేశంలో 80శాతం మొబైల్ ఫోన్లను దిగుమతి చేసుకునే పరిస్థితుల్లో ఉంటే.. ఇప్పుడు 99.9శాతం మొబైల్స్ ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయి. అంతేకాదు.. యూకే, నెదర్లాండ్స్, ఆస్ట్రియా, ఇటలీ, సౌతాఫ్రికా వంటి దేశాలకు ఎగుమతులు కూడా సాగుతున్నాయి. డిఫెన్స్ ప్రొడక్షన్‌తోపాటు.. అంతరిక్షం, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్ల తయారీ, నిర్మాణ రంగం, రైల్వే ఇన్‌ఫ్రాలోనూ అద్భుత ఫలితాలను సాధిస్తోంది.బ్రహ్మోస్ శక్తి సౌత్ చైనా సముద్రంలో కనిపిస్తోంది. ఫిలిప్పీన్స్ మన బ్రహ్మోస్‌ను కొనుగోలు చేసి.. చైనా సముద్రంలో మోహరించింది. ఇక ప్రపంచవ్యాప్తంగా జరిగే బ్లాక్‌ఫ్రైడే సేల్స్, సైబర్ మండే సేల్స్‌లో మేడిన్ ఇండియా ఉత్పత్తులనే భారీగా కొంటున్నారంటే ఈ కామర్స్ మార్కెట్‌లో మన డామినేషన్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రపంచానికి ఫ్యూచర్ మ్యానుఫాక్చరింగ్ హబ్ మనదే.

# రూ.3కే సైబర్ దాడుల నుంచి రక్షణ.. కొత్త ఇన్సూరెన్స్ స్కీమ్..



జీవితంలో అనుకోని ఆపద, నష్టాలు సంభవించినప్పుడు మనల్ని ఆదుకోవడానికి బీమా పథకాలు (ఇన్సూరెన్స్) చాలా ఉపయోగపడతాయి. ఆ సమయంలో ఆర్థిక నష్టాలు కలగకుండా చేదోడుగా ఉంటాయి. సాధారణంగా జీవిత బీమాతో పాటు వాహనాలు, ఆరోగ్యం తదితర వాటికి ఇన్స్యూరెన్స్ తీసుకుంటూ ఉంటాం. యజమాని మరణించినా, అంగవైకల్యం సంభవించినా జీవిత బీమా ఆ కుటుంబాన్ని ఆదుకుంటుంది. వాహనాలు చోరీకి గురైనా, ప్రమాదం జరిగిన వెహికల్ ఇన్స్యూరెన్స్ ఉపయోగపడుతుంది. అయితే ఇప్పుడు బీమా కంపెనీలో కొత్త రకం ఇన్స్యూరెన్స్ ను తీసుకువచ్చాయి. సైబర్ మోసాల బారిన పడే వ్యక్తులు, కంపెనీలకు బీమా అందజేస్తున్నాయి. ఈ రోజుల్లో ఒక్క టీ ధర కనీసం పది రూపాయలు ఉంటుంది. ఆ డబ్బులతో మూడు రోజుల పాటు బీమా కవరేజీ లభిస్తుంది.

### రోజుకు కేవలం మూడు రూపాయలే..

ఐడెంటిటీ చోరీ, సైబర్ దోపిడీ, ఆన్ లైన్ బెదిరింపుల నుంచి భద్రతకు బీమా కంపెనీలు ఇన్స్యూరెన్స్ అందజేస్తున్నాయి. వీటికి రోజుకు కేవలం రూ.3 చెల్లిస్తే సరిపోతుంది. ఇందుకోసం సాచెట్ కవర్లు అని పిలిచే చిన్న సైబర్ సెక్యూరిటీ కవర్లను రూపొందించాయి. ఆయా కంపెనీలు, వ్యక్తులు వీటిని కొనుగోలు చేయడం ద్వారా సైబర్ నేరాలకు నుంచి రక్షణ పొందవచ్చు. ఈ బీమా కవర్ల కోసం రోజుకు మూడు రూపాయాలు చెల్లిస్తే సరిపోతుంది.

### పెరిగిన మోసాలు..

ఆధునిక కాలంలో ప్రతి పనిని టెక్నాలజీ సాయంతో చాలా సులువుగా చేయవచ్చు. ఇంటర్నెట్ ను ఉపయోగించి ఇంటి నుంచే నిర్వహించుకోవచ్చు. షాపింగ్, బ్యాంకు లావాదేవీలు, ఇంట్లోకి కిరాణా సరకులు, టిక్కెట్ల బుక్కింగ్. ఇలా ప్రతిదీ చిటికెలో జరిగిపోతోంది. ఇదే సమయంలో సైబర్ నేరగాళ్ల కూడా రెచ్చిపోతున్నారు. నకిలీ వెబ్ సైట్లతో మోసాలకు పాల్పడుతున్నారు. వివిధ రకాల ఆఫర్ల పేరుతో డబ్బులు గుంజుతున్నారు. మన బ్యాంకు ఖాతాల వివరాలను చోరీ చేసి, డబ్బులు లాగేస్తున్నారు. ఇలాంటి మోసాల నుంచి కొత్తగా వచ్చిన బీమా సాచెట్ల ద్వారా రక్షణ లభిస్తుంది.


### సైబర్ మోసం అంటే..

ప్రముఖ కంపెనీల ప్రతినిధుల మాదిరిగా సైబర్ నేరగాళ్లు నటిస్తారు. లేకపోతే బ్యాంకు అధికారులమని చెబుతారు. మన బ్యాంకు, ఆధార్ కార్డుల వివరాలు అడుగుతారు. అలాగే నకిలీ వీడియోలు, వాయిస్ క్లోన్‌లు, టెక్ట్స్ మెసేజ్‌ల ద్వారా సంభాషణ సాగిస్తారు. సైబర్ నేరగాళ్లు ఏఐ సహాయంతో చిత్రాలు, వీడియోలను రూపొందించి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. అనేక మంది వీరి బారిన పడి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో బీమా కంపెనీలు తీసుకువచ్చిన సాచెట్ లపై అందరికీ ఆసక్తి పెరిగింది. వచ్చే ఐదేళ్లలో దేశంలో సైబర్ ఇన్సూరెన్స్ మార్కెట్ 27 నుంచి 30 శాతం వృద్ధిని సాధిస్తుందని అంచనా, ఏఐ ఆధారిత మోసానికి బీమా కవరేజీని కంపెనీలు పరిగణనలోకి తీసుకుంటాయి.

### లేటెస్ట్ టెక్నాలజీ..

గతంలో సైబర్ నేరాలు తక్కువ స్థాయిలోనే ఉండేవి. ఎస్ఎంఎస్ ఫిషింగ్, మోసపూరిత కాల్స్, ఓటీపీ దొంగతనాలు మాత్రమే జరిగేవి. వీటిపై ప్రజలకు అవగాహన పెరగడంతో అప్రమత్తంగా వ్యవహరించేవారు. అలాంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండేవారు. దీంతో సైబర్ నేరగాళ్లు లేటెస్ట్ టెక్నాలజీని మోసాల కోసం ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా జెన్ ఏఐతో ఆర్థిక నష్టాల తీవ్రత బాగా పెరిగింది.

# మామూలోడు కాదు ఎస్ఐని తీసుకొస్తానని బైక్ తీసుకెళ్లాడు చివరకు ఏం జరిగిందో తెలుసా..



అది ఎప్పుడూ వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రాంతం.. అక్కడో మనిషి నిలబడి ఉన్నాడు.. అటు ఇటు వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. అటుగా వస్తున్న ఓ బుల్లెట్ వాలాను ఆయన ఇటు రావాలంటూ సైగ చేశాడు. అతను రహదారిపైనే తన బైక్ ను ఆపాడు.. అక్కడకు వెళ్లిన ఆ అగంతకుడు వారికి ఓ మాట చెప్పగానే బైక్ వాలా రోడ్డు పక్కకు వచ్చాడు. అగంతకుడు చెప్పిన మాటలు విన్న బైక్ వాలా.. అతనికి తన వాహనాన్ని అప్పగించాడు. తన ద్విచక్ర వాహనం పట్టుకెళ్లిన వ్యక్తి కోసం ఎదురు చూస్తూనే ఉన్నాడు. చివరకు అనుమానం వచ్చి పోలీసుల దగ్గరకు వెళ్లగా.. అసలు విషయం తెలిసి లబోదిబోమన్నాడు.. చివరకు చేసేదేం లేక ఫిర్యాదు చేశాడు. ఈ షాకింగ్ ఘటన కరీంనగర్ నడి బొడ్డున జరిగింది.. ఈ ఘటన దొంగల అతి తెలివికి పరాకాష్టగా నిలిస్తే.. ఎస్సై పేరు చెప్పగానే వెనకా ముందు ఆలోచించకుండా తన వాహానాన్ని అప్పగించిన బైక్ వాలా తీరు విస్మయానికి గురిచేసింది.

### శాస్త్రీ రోడ్‌లో..

కరీంనగర్ శాస్త్రీ రోడ్‌లోని మెడికల్ ఏజెన్సీలు ఉన్న ఓ వీధిలో రాత్రి 8 గంటల ప్రాంతంలో జరిగిన విచిత్ర దొంగతనం అందరిని ఆశ్చర్యపర్చింది. రద్దీగా ఉన్న ప్రాంతంలో రోడ్డు పక్కన నిలబడిన అగంతకుడు ప్రత్యేకంగా బుల్లెట్ వాహనంపై వెల్తున్న అతన్ని ఆపి రోడ్డు పక్కకు తీసుకెళ్లి ఎస్సైని తీసుకువచ్చేందుకు బైక్ ఇవ్వాలని అడిగి మరీ తీసుకెళ్లాడు. ట్రాఫిక్ కానిస్టేబుల్ ముసుగులో రాయల్ ఇన్ ఫీల్డ్ నంబర్ %యూ02జుశ%7852 బైక్ ను తీసుకెళ్లిన అగంతకుడు ఎంతకీ తిరిగి రాకపోయే సరికి అనుమానం వచ్చిన బాధితుడు.. బొజ్జ శివం వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు రంగలోకి దిగి సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుని కోసం ఆరా తీసే పనిలో నిమగ్నం అయ్యారు.

### ఎన్నోవాహనాల రాకపోకలు..

అయితే శివం వెల్తున్న క్రమంలో అతన్ని మాత్రమే ఆపి మరీ బైక్ అడిగి అగంతకుడు ఎత్తుకెళ్లిన తీరు విస్మయం కల్గిస్తోంది. బాధితుని నుండి బైక్ అడిగినప్పుడు ఆదే రోడ్డు మీదుగా ఇతర వాహనాలు చాలా వెళ్తున్నాయి. ప్రత్యేకండా అతన్నే ఎందుకు ఆపాల్సి వచ్చిందోనన్న అనుమానం వస్తే.. దొంగ చేతికి వాహనం ఇచ్చే అవకాశమే ఉండకపోయేదని పేర్కొంటున్నారు. అంతేకాకుండా పోలీసు యంత్రాంగానికి సరిపడా వాహనాలను ప్రభుత్వం సమకూర్చిన సంగతి తెలిసిందే. ఎస్సై ఆ ప్రాంతానికి చేరుకోవాలంటే పెట్రోలింగ్ కార్ కూడా ఉంటుంది.. అంతకి కావాలంటే.. బండి కోసం కానిస్టేబుళ్లను పిలిపించుకునే అవకాశం కూడా ఉంటుంది. ఇలాంటి చిన్న లాజిక్ అర్థం చేసుకోకుండా బైక్ ఇవ్వాలని అడగగానే అతనికి అప్పగించడం విచిత్రంగా ఉందంటూ పేర్కొంటున్నారు. మొత్తానికి బుల్లెట్ విలువ రూ. 90 వేల నుంచి లక్ష వరకు ఉంటుందని పేర్కొంటున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మరో దారుణం కదులుతున్న కారులో బాలికపై సామూహిక అత్యాచారం



బిహార్‌లోని సహర్షా జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఓ టీనేజీ బాలికపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. కదులుతున్న కారులో బాలికపై ముగ్గురు వ్యక్తులు తుపాకీతో బెదిరించి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని బాధిత బాలిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై పోలీసులు సీరియస్‌గా స్పందించారు. బాధిత బాలిక మేకలు మేపుకుని ఇంటికి తిరిగి వస్తుండగా.. ముగ్గురు యువకులు బలవంతంగా ఆమెను కారులోకి ఎక్కించారు. ముగ్గురిలో ఒకరు కారు నడుపుతుండగా.. మరో ఇద్దరు కదులుతున్న కారులోనే బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారని బాధితులు విలపిస్తూ పోలీసులకు చెప్పుకుంది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టి ఒకరిని అరెస్ట్ చేశారు. మిగతా ఇద్దరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.బీహార్ లోని సహర్షా జిల్లాలో సెప్టెంబరు 14న ఈ దారుణ ఘటన జరిగింది. ఈ మేరకు బాలిక సదర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశామని ఎస్పీ హిమాన్షు చెప్పారు. బాధితురాలిని వైద్య పరీక్షల కోసం ఆస్పత్రికి తరలించామని చెప్పారు. ప్రస్తుతం ఈ ఘటనపై ఒక నిందితుడిని అరెస్టు చేశామని, మిగతా ఇద్దరి కోసం గాలిస్తున్నామని చెప్పారు. మరోవైపు నిందితులు ఉపయోగించిన కారును సీజ్ చేశామన్నారు.

# క్రెడిట్ కార్డులకు సూపర్ ప్రత్యామ్నాయం దీనితో డబ్బుల్లేకుండా షాపింగ్ చేయొచ్చు..




ప్రతి ఒక్కరికీ తమ జీవన ప్రయాణంలో వివిధ రకాల వస్తువులు అవసరమవుతాయి. వాటిని కొనుగోలు చేసే అవకాశం అందరికీ లేకపోవచ్చు. సామాన్య, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో తమ అవసరాలను వాయిదా వేసుకుంటారు. పేదరికం, తక్కువ ఆదాయం తదితర అంశాలు దీనికి కారణమవుతాయి. ఇలాంటి వారందరి కోసం బైనౌ పేమెంట్ లేటర్ (బీఎన్‌పీఎల్) అనే ఆప్షన్ అందుబాటులోకి వచ్చింది. వివిధ యాప్, బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు ఈ సదుపాయం కల్పిస్తున్నాయి. దీని ద్వారా ప్రజలు తమకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేసుకోవచ్చు. డబ్బులను తర్వాత కట్టవచ్చు. ఈ పేమెంట్ విధానం చాలా సులభంగా ఉంటుంది. దీని ఈఎంఐలకు ఎలాంటి అదనపు చార్జీలు ఉండవు, ఈ నేపథ్యంలో క్రెడిట్ కార్డులు, లోన్లకు ప్రత్యామ్నాయంగా బీఎన్ పీఎల్ విధానం బాగా పాపులర్ అయ్యింది. అంటే డబ్బులు లేకపోయినా షాపింగ్ చేసుకునే అవకాశం ఉంటుంది. దీని వల్ల కలిగే లాభ, నష్టాలు ఇలా ఉన్నాయి.అనుకూల అంశాలు..కొనుగోలు శక్తి పెరుగుదల.. బీఎన్ పీఎల్ విధానంలో ఖాతాదారులు తక్షణమే ఉత్పత్తులు, సేవలను కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుంది. వాటికి డబ్బులను కాలక్రమీణా చెల్లిస్తారు. దీని వల్ల కొనుగోలు శక్తి పెరిగి, మార్కెట్ పుంజుకుంటుంది. తక్కువ ఆదాయం ఉన్నవారు కూడా తమ అవసరాలకు అనుగుణంగా వస్తువులను కొనుగోలు చేసుకుంటారు. వారి అవసరాలు తీరడంతో పాటు మార్కెట్ లో అమ్మకాలు పెరుగుతాయి.సౌలభ్యం.. బీఎన్ పీఎల్ విధానానికి దరఖాస్తు ప్రక్రియ సులువుగా ఉంటుంది. కనీస డాక్యుమెంటేషన్ సరిపోతుంది. తక్షణమే ఆమోదం లభిస్తుంది. అవసరమైనప్పుడు క్రెడిట్ పొందడం సులభం అవుతుంది.వడ్డీ.. బీఎన్ పీఎల్ సేవలు ఖాతాదారులకు చాలా అనుకూలంగా ఉంటాయి. సకాలంలో చెల్లింపులు చేసిన వారికి వడ్డీ రహిత కొనుగోళ్లు అందిస్తాయి. సాంప్రదాయ క్రెడిట్ కార్డులతో పోల్చితే ఈ విధానం చాలా ఉపయోగంగా ఉంటుంది.ఫ్లెక్సిబుల్ రీపేమెంట్ ఆప్షన్లు.. వీటిలో సౌకర్యవంతమైన రీపేమెంట్ ప్లాన్లు ఉంటాయి. వినియోగదారులు తమ ఆర్థిక పరిస్థితికి బాగా సరిపోయే నిబంధనలను ఎంచుకోవడానికి వీలుంటుంది.మెరుగైన ఆర్థిక నిర్వహణ.. వస్తువులను కొనుగోలు చేసినప్పుడు ఏక మొత్తంలో కాకుండా కాలక్రమీణా డబ్బులు చెల్లించే అవకాశం ఉండడంతో ఆర్థిక ప్రణాళికకు ఇబ్బంది ఉండదు.ప్రతికూలతలు..ఖర్చు పెరిగే అవకాశం.. బీఎన్ పీఎల్ విధానం ఉండడం వల్ల అవసరం లేని వస్తువులను కూడా కొనుగోలు చేసే ప్రమాదం ఉంది. దీనివల్ల ఖర్చులు పెరిగిపోతాయి. అది మీ ఆర్థిక ప్రణాళికను దెబ్బతీస్తుంది. ఈ విధానంలో అవసరమైన మేరకే కొనుగోళ్లు జరుపుకోవాలి.జరిమానాలు.. వాయిదాలను సకాలంలో చెల్లించకపోతే ఆలస్య రుసుములు, భారీ ఫీజులు పడే అవకాశం ఉంది.క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం.. బీఎన్ పీఎల్ ను తరచూ ఉపయోగించడం, లేదా తప్పుగా నిర్వహించడం వల్ల క్రెడిట్ స్కోర్ పై ప్రతికూల ప్రభావం పడుతుంది. చెల్లింపులు తప్పిపోయినా, ఆలస్యమైనా ఇబ్బందులు కలుగుతాయి.నియంత్రణ.. బీఎన్ పీఎల్ పథకాలు కొత్తవి కావడంతో వాటిపై నియంత్రణ తక్కువగా ఉంటుంది. వీటి వల్ల వినియోగదారులు దోపిడీకి గురయ్యే అవకాశం కూడా ఉంది.నిబంధనలు.. కొన్ని సార్లు బీఎన్ పీఎల్ సేవలకు సంబంధించి సంక్లిష్ట నిబంధనలు, షరతులు ఉంటాయి. వినియోగదారులు వాటిని పూర్తి చదివి, అవగాహన చేసుకోవడం చాలా అవసరం.

# టోల్ గేట్లకు ఇక స్వస్తి శాటిలైట్ ఆధారిత కొత్త వ్యవస్థకు శ్రీకారంఎప్పటి నుంచి అమలంటే..

జాతీయ రహదారులపై పలుచోట్ల మనకు టోల్ ప్లాజాలు కనిపిస్తాయి. మనం అక్కడ ఆగి వాహనానికి పన్ను (టోల్) చెల్లించాలి. ద్విచక్ర, త్రిచక్ర వాహన చోదకులు మినహాయించి మిగిలిన వారందరూ పన్ను కట్టాల్సిందే. గతంలో టోల్ చెల్లించడానికి ఆగే వాహనాలతో జాతీయ రహదారులపై ట్రాఫిక్ జాములు ఏర్పడేవి. ప్రతి వాహన దారుడు ఆగి, డబ్బు కట్టడానికి సమయం పట్టేది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఫాస్టాగ్ విధానాన్ని తీసుకువచ్చింది. ఫాస్టాగ్ స్టిక్కర్ ఉన్న వాహనం టోల్ ప్లాజా మీదుగా వెళ్లినప్పుడు స్కానర్లు స్పందిస్తాయి. దాని ద్వారా టోల్ చార్జీ ఆ వాహన యాజమాని బ్యాంకు ఖాతా నుంచి ఆటోమేటిక్ గా కట్ అవుతుంది. దీని ద్వారా ట్రాఫిక్ జామ్‌లు, వెయిటింగ్ బాధలు తప్పాయి. కాగా.. వాహనాల నుంచి పన్ను వసూలు చేయడానికి మరో కొత్త విధానానికి ?ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ఏకంగా శాటిలైట్ ఆధారిత టోల్ కనెక్షన్ ప్రారంభించనుంది. ఈ పద్ధతి పూర్తిగా అమలైతే ఇప్పుడు కొనసాగుతున్న ఫాస్టాగ్ విధానం కూడా రద్దువుతుంది.శాటిలైట్ ఆధారిత విధానం..శాటిలైట్ ఆధారిత టోల్ కలెక్షన్ విధానంతో పన్ను వసూలు కొత్త మార్పులు రానున్నాయి. దీని ద్వారా ప్రయాణించిన దూరం ఆధారంగా కచ్చితమైన టోల్, లేదా చార్జీని వసూలు చేసే అవకాశం ఉంటుంది. ఈ ఉపగ్రహ ఆధారిత టోల్ విధానానికి భారత ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఈ విధానం పూర్తిగా అమల్లోకి వస్తే టోల్ ప్లాజా వద్ద ఆగాల్సిన అవసరం ఉండదు. మీరు ఉపగ్రహ పరిధిలోకి వచ్చినప్పుడు టోల్ ఆటోమేటిక్‌గా చెల్లిస్తారు. కొత్త టోల్ విధానాన్ని పరీక్షించేందుకు వచ్చే వారం ఆన్-బోర్డ్ యూనిట్లు (ఓబీయూ) ఉన్న కొన్ని వాహనాలను ప్రవేశపెట్టనున్నారు. వాహనం సిగ్నల్‌ను శాటిలైట్‌కు పంపడానికి ఓబీయూ ఒక ట్రాకర్‌లా పనిచేస్తుంది. ఈ విధానం పూర్తిగా అమలైతే ప్రస్తుతం కొనసాగుతున్న ఆర్ఎఫ్ఐడీ ఆధారిత ఫాస్టాగ్ వ్యవస్థ పూర్తిగా రద్దవుతుంది.ఆన్‌బోర్డు యూనిట్లు..శాటిలైట్ ఆధారిత టోల్ వ్యవస్థ పనిచేయాలంటే వాహనాల్లో ఆన్ బోర్డ్ యూనిట్లను తప్పనిసరిగా ఉండాలి. దీనికోసం ఆన్ బోర్డ్ యూనిట్లు కలిగిన కొత్త వాహనాలను ఉత్పత్తి చేస్తారు. ఇప్పటికే ఉన్న వాహనాల్లో బయటి నుంచి ఆన్ బోర్డ్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చు. ట్రక్కులు, బస్సులు ప్రమాదకర వస్తువులను తీసుకువెళ్లే వాహనాలలో ఆన్ బోర్డ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఆ తర్వాత అన్ని వాహనాలను విస్తరింపజేస్తారు.2025లో ప్రారంభందేశంలోని 2 వేల కిలోమీటర్ల జాతీయ రహదారుల పరిధిలో 2025 జూన్ నాటికి శాటిలైట్ ఆధారిత టోల్ విధానం తీసుకురానున్నారు. ఆ తర్వాత తొమ్మిది నెలల్లో 10 వేలు, 15 నెలల్లో 25 వేలు, రెండేళ్లలో 50 వేల కిలోమీటర్లకు పెంచాలని భావిస్తున్నారు. దీనిలో భాగంగా జాతీయ రహదారులపై జియో ఫెన్సింగ్‌ను కేంద్ర ప్రభుత్వానికి చెందిన హైవే యాజమాన్య సంస్థలు పూర్తి చేశాయి. టోల్ లెక్కింపు ప్రయోజనం కోసం కచ్చితమైన ఎంట్రీ,

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com